## ప్రతీకారం

ఆ ఊళ్ళో మూడంతస్తులమేడ, ఆ బంగళాలోని తన బెడ్ రూములో వెంకట్రామయ్య గారింకా నిద్రపోలేదు. ఫోమ్ బెడ్‌పైన వెల్లకిలా పడుకొని మెల్లిగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్ కేసి చూస్తూ తీవ్రంగా ఏదో ఆలోచిస్తున్నాడు.

తనకు ఇంత ఆస్తి ఐశ్వర్యం ఉండి కూడా సుఖాన్ని పొందలేక పోతున్నాడు. తన 50 యేండ్ల జీవితంలో ఎప్పుడూ ఆనందాన్ని చవి చూడలేక పోయాడు.

అందుకు ఏ కోణంలో ఆలోచించినా తన భార్యే కారణం!

తనకి పెళ్లయినప్పటి నుంచి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి, ఆ భార్య అనబడే రాక్షసి చేతిలో బందీగా బానిసైపోయాడు. అలాగే ఇప్పుడు జీవితం చివరి మెట్టుమీదికి చేరుకున్నాడు. ఈ సారి గుండెపోటు గాని వస్తే తాను చనిపోవడం ఖాయం అని డాక్టర్ చెప్పేశాడు. చనిపోతున్నందుకు బాధలేదు. కనీసం చనిపోయే ముందరైనా తన భార్య మీద కక్ష తీర్చుకోవాలి. కక్ష తీర్చుకోవడం ఎలా... ఎలా... చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు వెంకట్రామయ్య

ఆయన బుర్రలో తళుక్కుమని ఏదో ఆలోచన మెదిలింది. ఆ ... అంతే... అలాగే చేయాలి అనుకున్నాడు. అప్పుడు గాని బుద్ధిరాదు ఈ రాక్షసికి... అనుకుంటూ ఆయనో నిర్ణయానికి వచ్చాడు.

తర్వాత మూడు రోజులకి గుండె పోటొచ్చి మరణించాడు వెంకట్రామయ్య. అంతిమ క్రియలు ముగిసిన అనంతరం లాయరుగారు వెంకట్రామయ్యగారు చివరిఘడియల్లో రాయించిన వీలునామా చదువ సాగారు.

నాకు పిల్లలు లేని కారణంగా నా యావదాస్తిని ఈ కింద వివరిస్తున్న అనాథ శరణాలయానికి, దేవాలయానికి చెందేట్టు రాస్తున్నాను. ఒక్క ఐదు రూపాయలు మాత్రం నా భార్య చింతామణికి ఇస్తున్నాను. ఎందుకంటే ఆ రాక్షసి ఉరిపోసుకుని చచ్చేందుకు సరిపడే తాడు కొనడానికి. కాబట్టి ఆ అయిదు రూపాయలు మాత్రమే ఆమెకు చెందేట్టు రాస్తున్నాను.

భర్త చనిపోయినపుడయినా చలించని చింతామణి ఆ వీలునామా వింటూనే గొల్లుమంటూ నేల కూలిపోయింది.

—తుంగిని రాములు

## శృతి మించిన రాగం

ఈ వారం బహుమతి పొందిన కథ



రాధ లకారం ఖరీదు పెట్టి రమణమూర్తిని కొనుక్కొంది! పెళ్ళయి రెండు నెల్లయింది అత్తవారింటికి వెళ్ళాడు రమణమూర్తి తన శ్రీమతి రాధతో ఆ రోజు సాయంత్రం అలా పబ్లిక్ గార్డెన్స్ వైపు వెళ్ళారు దంపతులిద్దరూ

పార్కులో ఒక పొద ప్రక్కగా కూర్చున్నారు రాధా రమణులు కబుర్లు చెప్పుకొంటూ నవ్వుకొంటున్నారు.

"మీరు చాలా సరదాగా మాట్లాడతారండీ మా అక్కకూడా మీలాగే మంచి జోక్స్ వేస్తుంది. మమ్మల్నందర్నీ నవ్విస్తుంది. అన్నట్టు మీరు మా అక్కను చూడలేదుకదూ మనపెళ్ళికి రాలేకపోయిం ది నాళ్ళాయనతో సింగపూర్ టూర్ వెళ్ళింది" అంది విచారంగా ముఖం పెట్టి.

రాధ రమణమూర్తి కూర్చున్న చోటికి కొంత దూరంలో ఒక అమ్మాయి ఎవర్నో వెదుక్కొంటూ వస్తున్నది ఆ అమ్మాయి చాలా లేటెస్ట్‌గానూ ఫ్యాషనబుల్‌గానూ ఉంది.

## శ్రీదేవి కోచింగ్ సెంటర్



రఘురామ్ ఈ మధ్యనే ఒక కోచింగ్ సెంటర్ పెట్టి క్లాసులు కూడా తనే నిర్వహించసాగాడు.

కోచింగ్ సెంటర్ పెట్టి రెండ్నెల్లయినా విద్యార్థుల సంఖ్య ఏమాత్రం పెరగలేదు.

"కోచింగ్ సెంటర్‌కి మంచిపేరు పెడితే అప్పుడన్నా నీ అదృష్టం బావుంటుందేమో!" అని ఒక మిత్రుడు సలహా ఇచ్చాడు.

ఒక మంచి ముహూర్తాన ఆ కోచింగ్ సెంటర్‌కి "వెంకటేశ్వర కోచింగ్ సెంటర్" అని పేరు పెట్టారు.

"అయినా విద్యార్థుల సంఖ్య పెరగలేదు. ఇప్పుడొస్తున్న వాళ్ళ సంఖ్య ఎయిడ్స్ వచ్చిన రోగుల సంఖ్యలా వుంది."